# కర్నూలు | నంద్యాల వార్త

19 మార్చి , 2025 బుధవారం పేజీలు 4


## వైభవంగా ప్రారంభమైన శ్రీ సుయతీంద్రతీర్థుల ఆరాధన వేడుకలు

- జ్యోతి ప్రజ్వలనతో వేడుకలు ప్రారంభించిన పీఠాధిపతి
- బృందావనానికి ప్రత్యేక పూజలు
- భక్తులకు అనుగ్రహ సందేశం





**మంత్రాలయం, మార్చి 18, ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంయ శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మంగళవారం శ్రీ సుయతీంద్రతీర్థుల 12వ మహా సమారాధన వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ఈ ప్రత్యేక పూజలు ప్రారంభం చేశారు. శ్రీమఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఊంజల మంటపంలో పండితుల ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారి మూల బృందావనానికి పీఠాధిపతి విశేష పూజలు నిర్వహించారు. మహా పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి తరలివచ్చిన భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులను ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్ వెంకటేష్‌జోషి, సురేష్ కోణాపూర్, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహామూర్తి, పిఆర్ఓ

## తొలగించేది ఇంకెప్పుడు..!

: వార్తకు స్పందించిన ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి

**ఆలూరు రూరల్, మార్చి18, ప్రభాతవార్త:**
ఆలూరు పట్టణంలో బస్టాండ్ సమీపంలో గత 15 రోజుల నుండి చెత్త తొలగించకపోవడంతో స్థానికులు మరియు ప్రయాణికులు ప్రభాతవార్త దృష్టికి తీసుకురాగా తొలిగించేది ఇంకెప్పుడు శీర్షికన ప్రభాతవార్తలో కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే. ఈ శీర్షిక పై ఏరియా మాజీ ఎంపిటిసి భాస్కర్ ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన ఆ ప్రాంతాన్ని పరిశీలించి డీపీవోకు ఫోన్ చేసి అధికారులు ఉన్నట్లా లేనట్లా ఇంత చెత్త పేరుకుపోయినప్పటికి ప్రయాణికులతోపాటు ఆ ఏరియా వారు దుర్వాసనతో ఇబ్బందులు పడుతుంటే మీరు ఏమి చేస్తున్నారని ఆయన డీపీవో పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ ఇంత మంది ప్రయాణికులు, ఆ కాలనీవాసులు తిరుగుతున్న ఏరియాలో కనీసం డస్ట్‌బిన్‌లు లేకుండా రోడ్డు పై అంత చెత్త ఉన్నప్పటికి దాన్ని తొలగించకుండా ఎలా ఉన్నారని ప్రశ్నించారు. ఇంత చిన్న సమస్యను మీరు క్లియర్ చేయలేకపోతే నియోజకవర్గం మొత్తం ఎంత పారిశుద్ధ్యంగా ఉంచుతున్నారో ఇట్లే అర్థమవుతుందని డీపీవో పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపు ఉదయనికల్లా అక్కడ డస్ట్‌బిన్ ఏర్పాటుచేసి ఎలాంటి చెత్త చెదారం వేయకుండా చర్యలు తీసుకుంటామని డీపీవో ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ కురువెల్లి మల్లికార్జున, కో కన్వీనర్ వీరేష్, వార్డుమెంబర్లు వరుణ్, గౌడప్ప తదితరులు పాల్గొన్నారు.



# పేదల బియ్యం..డీలర్ల భోజ్యం..!

- 20 కిలోలకు 16 కిలోలు..15 కిలోలలకు 12 కిలోలే పంపిణీ
- స్టాక్ పాయింట్‌పై నెట్టేస్తున్న.. రేషన్ డీలర్లు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న కార్డుదారులు

**హాలహర్వి ప్రభాతవార్త:**







**పేదలకు ఉచితంగా అందించే రేషన్ బియ్యం సరఫరాలో దోపిడీ జరుగుతోంది. డీలర్లు కార్డుదారులకు రేషన్ బియ్యం సరుకులు సక్రమంగా పంపిణీ చేయకుండా ఆదాయ మార్గాలపై దృష్టి సారిస్తున్నారు. రెండు, మూడు కోటలు సక్రమంగా పంపిణీ చేసిన తర్వాత రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు కోతలు మొదలు పెట్టారు.**

హాలహర్వి మండలంలోని 44 చౌకదుకాణాలు ఉన్నాయి. అయితే మండలంలోని విరుపాపురం, బిలేహాల్, సిద్ధాపురం, బల్లూరు, మల్లికార్జునపల్లి, నిట్రవట్టి, గూళ్యం, బేవినహాల్ తదితర గ్రామాల్ల డీలర్లు కార్డుదారులకు రేషన్ బియ్యం, సరుకులు సక్రమంగా పంపిణీ చేయకుండా రేషన్ బియ్యం పంపిణీలో కోతలు పెట్టి మోసం చేస్తున్నారని కార్డుదారులు వాపోతు న్నారు. నిట్రవట్టి, మల్లికార్జునపల్లి, విరుపాపురం గ్రామాల్లో డీలర్లు 20 కేజీల కార్డులకు 16 కేజీలు, 15 కేజీల కార్డుకు 12 కేజీలు వేస్తూ కార్డుదారులను మోసం చేస్తున్నారని కార్డుదారులు వాపోతున్నారు. డీలర్లు కార్డుదారులతో 20 కేజీల రేషన్ బియ్యం వేస్తామని కార్డుదారులతో తంబ్ వేయించుకుని రేషన్ బియ్యం ఇవ్వడం లేదని కార్డుదారులు ఆరోపిస్తునానరు. కొంతమంది కార్డుదారులు వలసలు వెళ్లిన వారు రేషన్‌బియ్యం కోసం వస్తే వారితో తంబ్ వేయించుకుని రేషన్ బియ్యం వేయకుండా స్టాకు రాలేదని చెప్పి బియ్యం వేయకుండా డీలర్లు చేతులెత్తేస్తున్నారు. గత వైఎసాసఆర్సీపీ ప్రభుత్వంలో బియ్యం, పంచదార, కందిపప్పు, రాగులు ఇచ్చేవారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బియ్యం మాత్రమే వేస్తున్నారని కార్డుదారులు వాపోతున్నారు.

**- రెచ్చిపోతున్న డీలర్లు**

ఈనెల బియ్యం కోట తక్కువ వచ్చింది. ఈనెల తంబు వేస్తేనే వచ్చే నెల బియ్యం వేస్తామని, లేదంటే మళ్లీ వచ్చే నెల బియ్యం వేయమని డీలర్లు కార్డుదారులను భయభ్రాంతులకు గురిచేసి తంబులు వేయించుకుని బియ్యం వేయకుండా కార్డుదారులను మోసం చేస్తున్నారు.

**- తప్పు ఎవరిది...**

డీలర్లు తమకు స్టాకు పాయింట్ నుంచి తక్కువ తూకాలు వస్తాయని అంటున్నారు. స్టాకు పాయింట్ అధికారులు ఏమో కచ్చితమైన తూకాలతో గ్రామాలకు రేషన్ బియ్యం సరఫరా చేస్తున్నామని చెబుతున్నారు. అయితే రేషన్ సరుకులు కార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అనే దానిపై ఎక్కడా తనిఖీలు చేసినట్లు కనిపించడం లేదు.

### 16 కేజీలు మాత్రమే వస్తున్నాయి..

**- తిమ్మప్ప, నిట్రవట్టి గ్రామం**



మాకు నెలకు 20 కేజీల వరకు రేషన్ బియ్యం రావాల్సి ఉంది. కానీ కేవలం 16 కేజీలు మాత్రమే వస్తున్నాయి. ఇదేమిటని సంబంధిత రేషన్ డీలర్‌ను ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు. రేషన్ బియ్యంలో కోతలు ఏమిటో తెలియడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి రేషన్ బియ్యం సక్రమంగా సరఫరా జరిగేలా చూడాలి.

### విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**- యల్లప్ప, గూళ్యం గ్రామం**



రేషన్‌కార్డుదారులకు డీలర్లు తక్కువగా రేషన్ బియ్యం వేస్తున్నారు. దీనిపై సంబంధిత రెవెన్యూ అధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. కార్డుదారుల రేషన్‌లో కోతలు విధించకుండా చూడాలి. లేనిపక్షంలో ప్రజలతో కలిసి రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళనలకు పూనుకుంటాం.

### అక్రమాలకు పాల్పడిన డీలర్లపై చర్యలు

**- నజ్మాభాను, తహసీల్దార్, హాలహర్వి**

కార్డుదారులకు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయని డీలర్లపై చర్యలు తీసుకుంటాం. రేషన్‌కార్డుకు ఎన్ని కిలోలు వస్తాయో అన్ని కిలోలు కార్డుదారులకు వేయాల్సిందే. రేషన్ పంపిణీలో కోతలు విధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

## కర్నూలు జిల్లాలో 11 మంది ఎస్సైలు బదిలీ

**కర్నూలు, మార్చి 18, ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లాలో 11 మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. బాల నరసింహులును హుళగుంద నుంచి కర్నూలు త్రీ టౌన్ కు బదిలీ చేశారు. అదే క్రమంలో హనుమంత రెడ్డిని వీఆర్ మంచి కోసగికి బదిలీ చేశారు. చంద్రమోహన్ ను కోసిగి నుంచి కర్నూలు 3టౌన్ కు, కేశవను కొత్తపల్లి నుంచి నందవరం కు, శ్రీనివాసులు ను నందవరం నుంచి డీసీఆర్ బీ కర్నూలుకు, వి ఆర్ లో ఉన్న రమేష్ బాబును కర్నూలు వన్ టౌన్ కు, కర్నూలు 3 టౌన్ లో ఉన్న మన్మధ విజయ్ ను ఆస్పరి పోలీస్ స్టేషన్ కు, డీఎస్‌ఓ లో ఉన్న మల్లికార్జున ను జొన్నగిరికి, జొన్నగిరిలో ఉన్న జయ శేఖర్ ను ఆదోని త్రీ టౌన్ కు బదిలీ చేశారు. ఆలూరు లో పనిచేస్తున్న దిలీప్ కుమార్ ను హోలగుందకు అక్కడ పనిచేస్తున్న మహబూబ్బాషాను ఆలూరు కు బదిలీ చేశారు.

## మత్తు పదార్థాల నివారణకు.. పటిష్ఠమైన చర్యలు

: గంజాయి సాగు, మత్తు పదార్థాల సరఫరా, వినియోగానికి చెక్
: నార్కోటిక్స్ కోఆర్డినేషన్ సమావేశంలోజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, మార్చి 18, ప్రభాతవార్త :**
జిల్లాలో గంజాయి సాగు, మత్తు పదార్థాల సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టే విధంగా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు.. ముఖ్యంగా యూనివర్సిటీలు, మెడికల్ కళాశాలలు, ఇతర కళాశాలల్లో మత్తు పదార్థాల వినియోగం లేకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఇలాంటివి ఏవైనా జరుగుతుంటే దాచి పెట్టవద్దని, విద్యార్థుల భవిష్యత్తు కు సంబంధించిన అంశమని, వెంటనే పోలీస్ కు సమాచారం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్, అటవీ శాఖల అధికారులు కూడా గంజాయి సాగు, మత్తు పదార్థాల వినియోగం పట్ల నిఘా ఉంచాలని ప్రాంతాల్లో కూడా గంజాయి సాగుపై నిఘా ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి పాఠశాలల్లో వ్యాస రచన, వక్తృత్వ పోటీలు, ర్యాలీలు, ప్రతిజ్ఞ ల ద్వారా విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని డీఈవో ను ఆదేశించారు. కర్నూలు నగరంలో ఉన్న వార్డు సెక్రటేరియట్ లు వచ్చే ఫిర్యాదులను పోలీస్ శాఖకు అందించేలా అడ్మిన్ సెక్రటరీకి తగిన ఆదేశాలు జారీ చేయాలని ఎస్పీ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. బస్సులు, రైళ్ళ ద్వారా వీటి రవాణాను పూర్తిగా అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు.. ఈ అంశంపై డ్రైవర్లు, కండక్టర్లకు అవగాహన కల్పించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాల వినియోగానికి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ పి పేర్కొన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, అదనపు మున్సిపల్ కమీషనర్ ఆర్జీవి కృష్ణ, ఎక్సైజ్ సూపరిన్టెండెంట్ సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టరు

- గార్డులు అప్రమత్తంగా ఉండాలన్న కలెక్టరు



**నంద్యాల, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి**
భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవిఎం గోడౌన్లను నంద్యాల జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మంగళవారం టెక్కెమార్కెట్‌యర్డులోని ఈవిఎంలను భద్రపరచిన గోడౌన్లను గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఇందులో భాగంగా ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టరులో జిల్లా కలెక్టరు సంతకం చేశారు. ఈవిఎంల గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసుగార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ రామునాయక్, ఆర్‌డిఓ విశ్వనాథ్, నంద్యాల తహశీల్దారు ప్రియదర్శిని, ఎన్నికల విభాగం తహశీల్దారు జయప్రసాద్, గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతిధులు కాంగ్రెస్ తరపున రియాజ్‌బాషా, వైకాపా తరపున సాయిరాంరెడ్డి, టిడిపి తరపున శివరామిరెడ్డి, బిజెపి తరపున చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వేలను త్వరగా పూర్తి చేయండి

: అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించండి హెచ్ ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ కలెక్టర్ అనురాధ



**చిప్పగిరి, మార్చి, 18, ప్రభాతవార్త**
ప్రభుత్వ సర్వేలను అధికారులు త్వర త్వరగా సకాలంలో పూర్తి చేయాలని హెచ్ ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ కలెక్టర్, మండల స్పెషల్ అధికారి అనురాధ పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీవో అల్లా బకాస్ ఆధ్వర్యంలో మండలంలోని మండల స్థాయి అధికారులు, సచివాలయ గ్రామపంచాయతీ కార్య దర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులతో మండల స్పెషల్ అధికారి అనురాధ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డిప్యూటీ కలెక్టర్ మండల స్పెషల్ అధికారి అనురాధ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ శాఖలలో వివిధ సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించిందని వాటిని క్రమం తప్పకుండ పూర్తి చేయాలన్నారు. అనంతరం విడతలవారీగా గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనుల పై సమీక్ష జరిపారు. చిప్పగిరి మండలం ఆస్పరేషన్ బ్లాక్ కింద ఎంపిక కావడం సంతోషకరమన్నారు. దీంతో మండలంలో సిసి రోడ్లు డ్రైనేజీ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గృహ నిర్మాణ లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రభుత్వానికి మంజూరుకు నివేదికలను తయారు చేయాలన్నారు. అలాగే వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మించుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించి నిర్మాణాలు చేపట్టే విధంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కార్యదర్శులు కృషి చేయాలి అన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామ స్థాయి అధికారులు అప్రమత్తం చేయాలన్నారు. అలాగే ఎండకు వడదెబ్బకు గురికాకుండా వైద్యాధికారులు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు గ్రామా ల్లో ప్రత్యేక మొబైల్ కేంద్రాలను ఏర్పాటు చేసి వడదెబ్బ కు గురికాకుండా ఓ ఆర్ ఎస్ రాకెట్లను మందులను అందించాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధం ఎప్పటికప్పుడు తొలగించి మురికి నీరు నిల్వ ఉండకుండా కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇకనుండి స్పెషల్ అధికారుల పాలనలో అధికారులు విధుల పట్ల ఏ ఒక్కరు నిర్లక్ష్యం చేయకూడదు అన్నారు. గ్రామాలలో ఉపాధి కూలీలు వలసలు వెళ్లకుండా పనులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ సూపర్డెంట్ శ్రీనివాసులు, ఈఓపిఆర్డి బాలన్న, పంచాయతీరాజ్ జైఇ సోమప్ప, ఆర్డబ్ల్యూఎస్ మల్లికార్జున రెడ్డి, ఎంఈఓ సావిత్రి, ఏపిఎం నాగార్జున, ఏ పీ ఓ జుబేర్ అహ్మద్, మండల ఆస్పరషన్ బ్లాక్ కన్వీనర్ నరసింహ, హౌసింగ్ ఏఈ భవ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసన్న, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటికి జాతీయ రహదారిపై బైఠాయించిన ప్రజలు

- రెండు గంటలపాటు రోడ్డు దిగ్బంధం
- ఇబ్బందులు పడిన ప్రయాణికులు
- త్వరలోనే సమస్య పరిష్కరిస్తామన్న అధికారులు



**మంత్రాలయం, మార్చి 18, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామ ప్రజలు తాము ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య పరిష్కరించాలని మంగళవారం జాతీయ రహదారి 167పై బైఠాయించారు. గతకొద్ది సంవత్సరాలుగా గ్రామంలో తీవ్ర తాగునీటి ఎద్దడి ప్రజలు ఎదుర్కొంటున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదంటూ రోడ్డును దిగ్బంధనం చేశారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి అసలుతాగునీటి సమస్య పరిష్కారానికి దారిచూపడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరాలుగా గ్రామంలో తాగునీటి సమస్య ఉన్నాపట్టించుకునే నాధుడు కరువ య్యాడం టూ గ్రామస్తులు వేరేదారిలేక రోడ్డుపై బైఠాయించినట్లు గ్రామస్తులు తెలిపారు. సుమారు రెండు గంటలపాటుతీవ్రమైన ఎండలో ప్రజలు రోడ్డుపై బైఠాయించడంతో రోడ్డుపై ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయాయి. ముఖ్యంగా ఈజాతీయ రహదారి గుండా శ్రీ రాఘవేంద్రస్వామి భక్తులు వస్తుంటారు. రోడ్డుపై ట్రాఫిక్ జామ్ కావడంతో భక్తులు, ప్రయాణికులు, ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్డుపై ట్రాఫిక్ జామ్ కావడంతో సమాచారం తెలుసుకున్న సిఐ రామాంజులు, తహశిల్దార్ రవిలు తమ సిబ్బందితో అక్కడికి చేరుకుని పరిస్థితిని గమనించారు. ప్రభుత్వ అధికారులతో చర్చించి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు ప్రజలకు హామీ ఇచ్చారు. దీంతో గ్రామప్రజలు ఆమ ఆందోళనను విరమించారు.



## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె, మార్చి18, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలం కటికవానికుంట గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన సుంకులమ్మ అమ్మవారిని బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించి 21 రోజుల కార్యక్రమం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు మల్లేశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సరస్వతి పూజ చేశారు పదవ తరగతి పరీక్షల్లో బెంచీలు మరిచారు అన్న ప్రభాతవార్త శీర్షికకు స్పందన..



**హోళగుంద మార్చి 18, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఈనెల 17వ తేదీ అనగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. అయితే స్థానికంగా జరిగిన ఈ పదవ తరగతి పరీక్షలలో కొంతమంది విద్యార్థులను నేలపై పరీక్షలు రాయించటంతో ఘనంగా సరస్వతి పూజ చేశారు పదవ తరగతి పరీక్షలలో నేలపై రాయించారు అంటూ ప్రభాతవార్త ప్రచురించడంతో ఎట్టకేలకు మండల విద్యాశాఖ అధికారులు స్పందించారు. ఇందులో భాగంగానే వారు మంగళవారం స్థానికంగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏ మరియు బి సెంటర్లలో ఒకటి కూడా స్పందించి మండల విద్యాశాఖ అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానికంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలైన నేతాజీ పబ్లిక్ స్కూల్, రాయల్ రిఫా, రివా ఇంగ్లీష్ మీడియం స్కూల్, విజ్ఞుడం పబ్లిక్ స్కూల్ ప్రైవేటు పాఠశాలలోని బెంచీలను తీసుకువచ్చి పదవ తరగతి పరీక్షలలో నేలపై రాసిన విద్యార్థులకు అనుగుణంగా బెంచీలను ఏర్పాటు చేశారు. దీంతో అటు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ప్రజా సంఘాల నేతలు మండల విద్యాశాఖ అధికారులపై ఇదే పని వారు పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యే దానికన్నా ముందే చేసి ఉంటే ఎంతో హర్షదాయకమని అన్నారు. అయినా కూడా వార్త కథనాల ద్వారా సోషల్ మీడియాలో ప్రచారమై ఎటకేలకు అధికారులు స్పందించగా అధికారులు తీసుకున్న నిర్ణయానికి విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజా సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. దీంతో నేడు జరగబోయే రెండవ పరీక్షకు విద్యార్థులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో రాయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గోరంట్ల జాతరలో బహిరంగంగా వెలసిన.. బెల్టు షాపులు

**- అనుమతి లేదని ఎక్సైజ్ శాఖ అధికారుల హెచ్చరికలు. . భేఖాతర్**
**- దిక్కరిస్తే కేసులు నమోదు : సి.ఐ ఎం. మంజుల**
**- మద్యం అమ్మకాలకు అనుమతి లేదు : ఎస్.ఐ**





**కోడుమూరు, మార్చి 18, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో జరిగే జాతర సందర్భంగా బెల్టు షాపుల నిర్వాహకులు పోటా పోటీగా బహిరంగంగా బెల్టు షాపులను ఏర్పాటు చేసుకోవడం గమనార్హం. వీటిలో గోరంట్ల గ్రామానికి సంబంధించిన మూడు, క్రిష్ణగిరి మండలానికి సంబంధించిన రెండు మద్యం అంగళ్లను ఏర్పాటు చేసుకోవడం శోచనీయం. కర్నూలు జిల్లాల్లోనే గోరంట్ల జాతర అంటే ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న విషయం తెలిసిందే. ఈ జాతర ఇక్కడ దాదాపు 20 రోజుల పాటు సందడంతా హంద్రీ నదిలో కనిపిసా_యి. అందుకే ఈ ఉత్సవ కార్యక్రమాలను తిలకించేందుకు జిల్లాలోని ఆయా గ్రామాల నుంచి భారీగా ప్రజలు తరలొస్తారు. ఇదే అదునుగా బావించిన కోడుమూరు, క్రిష్ణగిరి గ్రామాల మద్యం వ్యాపారులు గోరంట్ల గ్రామంలో భారీ ఎత్తున బెల్టు వ్యాపారాలను నిర్వహించేందుకు సన్నాహలు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు గోరంట్ల గ్రామ హంద్రీ నదిలో కోడుమూరు, క్రిష్ణగిరి మద్యం దుకాణదారులు పోటా పోటీగా మద్యం స్టాల్స్‌ను ఏర్పాటు చేసుకోవడం శోచనీయం. జాతరలో ప్రజలకు తాగు నీరు దొరకక పోయినా .. ఇక్కడ మాత్రం మద్యం పుష్కలంగా లభిస్తోందనే చెప్పాలి. ఈ స్టాల్స్ దగ్గర మందు బాబులు ఎంత అడిగితే అంతా మద్యం తాపేందుకు అక్కడి నిర్వాహుకలు భారీ స్థాయిలో మద్యం స్టాకును ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. ఈ వ్యాపారాలను మంగళవారం నుంచే హంద్రీ నదిలో ఎంతో ధర్జాగా మద్యం స్టాల్స్‌ను ఏర్పాటు చేసుకొని బెల్టు వ్యాపారాలకు శ్రీకారం చుట్టడం కొసమెరుపు. ఇది ఇలా ఉండగా కోడుమూరు ఎక్సైజ్ శాఖ పోలీసుల అనధికారికంగా మద్యం విక్రయాలపై ముందస్తుగా చర్యలు లేక పోవడంతోనే జాతరల్లో అక్రమ మద్యం అమ్మకాలుల తెరపైకి వచ్చాయనే చెప్పాలి. కాగా ఆ శాఖా అధికారులు మద్యం అమ్మకాలు ప్రతి నెల భారీ స్థాయిలో చూపించి టార్గెట్ పూర్తి చేసుకోవాలనే తపనతోనే వారి పని తీరు కనిపిస్తుందనేది స్పష్టమవుతోంది. అందుకేనేమో ఇంత వరకు బెల్టు షాపుల నిర్వహణపై నామ మాత్రంగా కూడా చర్యలు తీసుకోలేదన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. దీంతో అధికారులు అనుసరిస్తున్న వైఖరి మూలంగా కోడుమూరులో ఏర్పడ్డ మద్యం సిండికేట్ల వ్యాపారాలల్లో వైసీపీతో పాటు కూటమి నాయకులు జతకట్టి కూటమి ప్రభుత్వ ఆదేశాలను నీరు గారుస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

**అనుమతివ్వ లేదు – కోడుమూరు ఎక్సైజ్ శాఖ సి.ఐ మంజుల ః** గోరంట్ల జాతరలో మద్యం అమ్మకాలకు అనుమతివ్వ లేదని కోడుమూరు ఎక్సైజ్ సి.ఐ మంజుల తెలిపారు. అనుమతుల్లేకుండా అమ్మకాలు సాగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మద్యం అమ్మకాలకు అనుమతి లేదు ః కోడుమూరు ఎస్.ఐ శ్రీనివాసులు ః జాతరలో మద్యం అమ్మకాలకు అనుమతుల్లేవని కోడుమూరు ఎస్.ఐ శ్రీనివాసులు తెలిపారు. హంద్రీ నదిలో బెల్టు షాపులు కనిపిస్తే వాటిపై దాడులు చేస్తామని హెచ్చరించారు. అలాంటి వాటి గురించి తనకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ప్లాస్టిక్ వినియోగం క్యాన్సర్ కారకం

**–చాగలమర్రి ఇఒ తెహరాహుస్సేన్**



**చాగలమర్రి, మార్చి 18, ప్రభాతవార్త :** ప్లాస్టిక్ వినియోగం క్యాన స్ర్ కారకమని చాగలమర్రి మేజర్ గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తెహరాహుస్సేన్ అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత _ర్వులు, జిల్లా కలెక్టరు ఆదేశాలమేరకు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దే సంకల్పంతో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ దినోత్సవంగా జరుపుకొంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చాగలమర్రి పురవీధుల్లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర ప్రత్యేక వాహనంతో మైకుద్వారా ప్రజలను చైతన్యం చేశారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమి జూట్‌గుడ్డ, సాధారణ గుడ్డతో తయారుచేసిన సంచులు వినియోగించాలన్నారు. మురుగునీటి కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు, తదితర కుళ్లిపోయిన పదార్థాలు వేయరాదన్నారు. పంచాయతీ బోర్డు ఆదేశాలమేరకు వ్యతిఇరేకంగా వ్యవహరించిన వారిపై పంచాయతీరాజ్ యాక్ట్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. త్రాగడానికి స్టీలు, రాగి బాటిల్ వినియోగించాలన్నారు. పా_ల్లస్టిక్ వ _ర్థాలు భూమిలో 400 సంవత్సరాలు పైగ ఉంటాయన్నారు. మైక్రో ప్లాస్టిక్‌గా మారి భూగర్భజలాలను కలుషితం చేస్తుందన్నారు. ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. సమిష్టిసహకారంతో ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడదామని ఆయన పిలుపునిచ్చారు.

## విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలను పరిష్కరించాలి

**– డీఈ కార్యాలయం ముందు ధర్నా చేపట్టిన మీటర్ రీడర్స్**




**ఆదోనిలీగల్, మార్చి18, ప్రభాతవార్త;** విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఆదోని పవర్ హౌస్‌లో డీఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. మీటర్ రీడర్స్ సమస్యలపై డీఈ హరికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం అమలు చేస్తున్న స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత అదేవిధంగా కొనసాగిస్తూ ఆ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది కార్మికుల కడుపు కొట్టే విధానాలను మానుకోవాలన్నారు. స్మార్ట్ మీటర్స్ విధానంతో రీడర్స్ రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. లేకపోతే ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను ఆ రంగంలో పనిచేస్తున్న మీటర్స్ కార్మికులకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఈ రంగంలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు వై.టి.భీమ్‌రాజ్, వెంకన్న, ఏఐటీయూసీ జిల్లా కల్లుబావి రాజు, జిల్లా కోశాధికారి దశరథ్, ఆదోని ఏపీవీఎంఆర్ కార్యదర్శి వెంకటేష్, మీటర్ రీడర్స్ ఫిరోజ్, సుధాకర్, రామంజి, నవీన్, విజయ్, ఆలూరు మహేష్, శ్రీకాంత్‌రెడ్డి, మీటర్ రీడర్‌లు పాల్గొన్నారు.

## హలో మాల చలో తిరుపతి మాలల యుద్ధ గర్జనను విజయవంతం చేయండి



**వెల్దుర్తి, మార్చి18, ప్రభాతవార్త :** హలో మాల చలో తిరుపతి మాలల యుద్ధ గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాయలసీమ మాల మహానాడు అధ్యక్షులు బొల్లి మద్దిలేటి పబ్బతి రామసుబ్బయ్య అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని మాల వీధిలో మంగళవారం మాల మహానాడు మండల అధ్యక్షులు లింగం శ్రీనివాసులు అధ్యక్షతన ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మండల నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలంతా ఏకమై ఈ నెల23న తిరుపతిలో జరిగే మాలల యద్ధగర _న మహాసభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ ప్రకారం 341 ఆర్టికల్‌ను రద్దు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు లింగం శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు అక్కెం మధు, రంగస్వామి, శేఖర్, నేరేముల చంద్ర, పి. మధుబాబు, బాలాపురం రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



**క్రిష్ణగిరి, మార్చి18, ప్రభాతవార్త :** మండల పరిదిలోని కటారుకొండ గ్రామానికి చెందిన షేక్ హమీదాబీ 70 సంవత్సరాల మహిళ అదృశ్యం అయినట్లు వారి కుటుంబసభ్యులు షేక్ ఖలీల్‌భాషా పిర్యాదు చేశారు. పిర్యాదులో ఫిబ్రవరి 1వ తారీఖున డోన్‌లో తమ్ముని ఇంటికి వెళ్లి వెళ్లిందన్నారు. అక్కడ ఆరా తీయగా రాలేదన్నారు. చుట్టుప్రక్కల ఉన్న బంధువుల ఇంట్లో వెళ్లి ఆరా తీయగా ఎక్కడ కనిపించలేదన్నారు. వయస్సురీత్యా మతిస్థితం సరిగా లేదన్నారు. దీంతో మంగళవారం రోజు క్రిష్ణగిరి పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. బాదితులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ మల్లికార్జున తెలిపారు.

## గ్రంథాలయానికి ఎంబీబీఎస్ పుస్తకాల వితరణ



**బనగానపల్లె, మార్చి18, ప్రభాతవార్త:** పట్టణంలోని శాఖ గ్రంథాలయానికి విశ్రాంత ఉపాధ్యాయులు కె.సురేష్ కుమార్‌రెడ్డి దాదాపు రూ.15వేలు విలువ చేసే ఎంబీబీఎస్ మరియు మెడిసిన్ పీజీకి సంబంధించిన పుస్తకాలను గ్రంథాలయానికి మంగళవారం అందజేశారు. ఈ మేరకు గ్రంథాలయాధికారి జలాల్ బషీర్ అహమ్మద్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి జలాల్ బషీర్ అహమ్మద్ మాట్లాడుతూ ఎవరైనా మెడిసిన్ చదివే విద్యార్థులు ఈ పుస్తకాలను వినియోగించుకోవాలని తెలియజేశారు. అలాగే రాబోయే వేసవిలో తమ పిల్లలను తల్లిదండ్రులు వేసవి సెలవులను గ్రంథాలయాలను సందర్శించేలా చర్యలు తీసుకోగలరని తెలియజేస్తూ శాశ్వత సభ్యత్వం రూ.100లు తమ పిల్లల పేరిట కట్టి పుస్తకాలను ఇళ్లకు తీసుకువెళ్లి చదువుకునేలా సభ్యత్వాన్ని ఇపి ్పంచాలని కోరుతున్నట్లు తెలిపారు. రాబోయే పోటీ పరీక్షలకు సంబంధించి మెటీరియల్ కొనుగోలుకు పిల్లల భవిష్యత్తు కొరకు దాతలు ముందుకు రావాలని ఆయన తెలియజేశారు.

## మూల పెద్దమ్మ అమ్మవారికి వెండి త్రిశూలం బహూకరణ

**– రూ.70 వేలు విలువ చేసే త్రిశూలం బహూకరించిన దేవమాడ ఎల్లనాగన్న, భూలక్ష్మి దంపతులు**



**గడివేముల, మార్చి18, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన భక్తుల పాలిట కొంగుబంగారమైన శ్రీ మూల పెద్దమ్మ అమ్మవారికి మంగళవారం గడివేములకు చెందిన బండల దుకాణం యజమాని దేవమాడ ఎల్లనాగన్న, భూలక్ష్మి దంపతులు బహూకరించిట్లు ఆలయ ఈవో రామలింగారెడ్డి తెలిపారు. మిడుతూరు మండలం పీరుసాహెబ్‌పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కీ.శే. దేవమాడ లక్ష్మన్న కుమారుడైన ఎల్ల నాగనన, భూలక్ష్మి దంపతులు అమ్మవారికి రూ.70 వేలు విలువచేసే వెండి త్రిశూలం బహూకరించి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ఫెస్టివల్ కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి, నరేంద్రరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి రామలింగారెడ్డి, ఆలయ సిబ్బంది రామసుబ్బయ్యలు అమ్మవారికి వెండి త్రిశూలాన్ని బహూకరించిన బండల డిపో నాగన్న దంపతులకు శాలువా, కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మూల పెద్దమ్మ ఆలయ ఫెస్టివల్ కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి, దేశం నరేంద్రరెడ్డి, మిడుతూరు మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు దేవమాడ జయమ్మ, టీడీపీ బీసీ సంఘం నాయకులు దేవమాడ జయరాముడు, పెద్ద నాగస్వామి, కుటుంబ సభ్యులతోపాటు ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది రామసుబ్బయ్య పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థులకు ఎస్సై ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**వెల్దుర్తి, మార్చి18, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి గురుకుల బాలికల పాఠశాలలో పదోతరగతి రాస్తున్న విద్యార్థులకు వెల్దుర్తి ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో పోలీస్‌సిబ్బంది మజ్జిగను పంపిణీ చేశారు. ఈ పాఠశాలలో ఉన్న రెండు పరీక్ష కేంద్రాల విద్యార్థులు పరీక్షలు రాశాక తిరిగి వెళ్తున్న సమయంలో వారికి పోలీసులు స్వయంగా మజ్జిగను పోసి అందించారు. మండు వేసవిలో విద్యార్థుల దాహార్తిని తీర్చే ఈ సేవాకార్యక్రమంపై విద్యార్థుల తల్లితండ్రులు, ఆయా పాఠశాలల యాజమాన్యం వెల్దుర్తి ఎస్సైను, పోలీస్‌సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## పగిడ్యాల గ్రామానికి తక్షణమే ఫీల్డ్‌అసిస్టెంట్‌ను నియమించాలి

**– సిపిఎం (ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు**



**పగిడ్యాల, మార్చి 18, ప్రభాతవార్త :** పగిడ్యాల గ్రామానికి ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించాలనీ సిపిఎం (ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఉపాధికూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పగిడ్యాల గ్రామానికి ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడంతో ఉపాధికూలీలకు ,గ్రూపులకు మేటీలుకు ఎవరికి మాస్టర్ కాపీ ఇవ్వవకపోవడంతో గ్రూపు సభ్యులు పనిదగ్గరకి వెళ్లి పేర్లు లేకపోవడంతో వెనక్కి వెళ్లడం జరుగుతుందన్నారు. దూరప్రాంతం నుండి వచ్చి వెనక్కి వెళ్లడం చాలా విచారకరమన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించి సమస్యలను పరిష్కరించాలనీ, ఉపాధికూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతన బిల్లులు సంబంధిత అధికారులు మంజూరు చేయించాలన్నారు. ఎండలు మండిపోతున్నయనీ అయితే ఉపాధికూలీల వద్ద టెంట్లు, మజ్జిగ, మెడికల్ కిట్లు, అందుబాటులో లేవన్నారు. ఐదు కిలోమీటర్ల దూరంలో పనులు చేపడితే వారికి రవాణా ఖర్చులు ప్రభుత్వం వారి అకౌంట్లో వేయాలన్నారు. దినసరి కూలీ రూ.600లు ఇవ్వాలనీ, 200రోజులు పనిదినాలు కల్పించాలనీ, సమ్మర్ అలవెన్స్ కల్పించాలనీ డిమాండ్ చేశారు. లేనిచో గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూక అధ్యక్షులు చెరుకుచర్ల ఎస్.సుధాకర్, సింధూర గ్రూప్ కూలీలు, శ్రీను, వెంకటేశ్వర్లు, రాముడు, నాగేశ్వరమ్మ, చిన్న రమణమ్మ, వెంకటరాముడు, లక్ష్మిగ్రూపు కూలీలు, నాగేశ్వరరావు, శ్రీను, బాలస్వామి, గోపాల్, శ్రీరాములు, సుజాత, లక్ష్మిదేవి, రాజకుమారి, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుండె శస్త్రచికిత్స చేయించుకున్న గురుస్వామిని

**: పరామరి ్శంచిన భూమాజగత్‌విఖ్యాతరెడ్డి**



**రుద్రవరం, మార్చి 18, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన రుద్రవరానికి చెందిన టిడిపి నేత డా.మొల్కగురుస్వామి గుండెశస్త్రచికిత్స చేయించుకున్నారు. సమాచారం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి యువనేత భూమాజగత్ విఖ్యాతరెడ్డి మంగళవారం రుద్రవరానికి చేరుకుని గురుస్వామిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రుద్రవరానికి చెందిన పార్టీ కార్యకర్త పోల్‌దాస్‌చిన్నకొండయ్య అనారోగ్యానికి గురయ్యారన్న సమాచారం మేరకు ఇంటి వద్దకు చేరుకుని కుటుంబీకులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఎల్‌వి.రంగనాయకులు, పోలాగురుమూర్తి, అల్లాడిచంద్రశేఖర్‌యాదవ్, బండారుబాలరాజు యాదవ్, నంద్యాల ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్మలపాటిరాజారావు, దూదేకులమౌలాలి, గాంతిబండలశ్రీను, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిపొందిన వారే మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మను విమర్శించడమా



**తుగ్గలి, మార్చి 18, ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ నుండి లబ్ధిపొందిన వారే ఆమెను విమర్శించడంపై ప్రజలు నవ్వు కుంటున్నారని, చెరువులలో జరిగిన అభివృద్ధి ప్రత్యక్షంగా కనిపిస్తున్న అవినీతి అంటారా అని వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నగేష్‌యాదవ్ తెలిపారు. మంగళవారం జి.ఎర్రగుడి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రస్తుతం మాట్లాడుతున్న కొంతమంది తెలుగుదేశం నాయకులు అప్పటి ఎమ్మెల్యే శ్రీదేవమ్మ నుండి లబ్ధి పొందిన విషయం జిల్లా ప్రజలందరికి తెలుసునని, అలాంటి నాయకులు నేడు వన్‌టైం సెటిల్మెంట్ ఎమ్మెల్యే అని, కేఈ శ్యామ్‌కుమార్ శాశ్వీత ఎమ్మెల్యే అని పేర్కొనడం హాస్యాస్పదం అన్నారు. ఎవరైనా సరే ఎమ్మెల్యే కావాలంటే ప్రజల సహకారం అవసరమన్న విషయం టిడిపి నాయకులు గమనించాలన్నారు, పత్తికొండ నియోజకవర్గం లోని పలు చెరువులలో రూ.36 కోట్లతో చేసిన అభివృద్ధి పనులు ప్రత్యక్షంగా కనపడుతున్న వాటికి ఇంత వరకు ప్రభుత్వం ఒక్క రూపాయికూడా బిల్లు ఇవ్వక పోయినప్పటికి రూ.36 కోట్లు అవినీతి జరిగిందని ఎమ్మెల్యే కేఈ అసెంబ్లీలో మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన వివర్శించారు, టమోటా సాగు చేసే రైతులందరికి ఉపయోగ పడే విధంగా టమోటా మార్కెట్ దగ్గరైన హోసూరు వద్ద అప్పటి ఎమ్మెల్యే శ్రీదేవమ్మటమోటా ప్రాసెసింగ్ యూనిట్‌కు భూమి పూజ చేసి నిధులు సైతం విడుదల మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే కేఈ అక్కడి నుండి మార్చి వేరే చోటా నిర్మించేందుకు భూమి పూజ చేసి మేమే టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌కు నిధులు మంజూరు చేశామని చెప్పుకోవడం దారుణమన్నారు. టిడిపి నాయకులు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అయింది ప్రజలకు ఏమి చేశారో చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని ఆయన ఎద్దేవ చేశారు.

## పన్నుల వసూలకు అదనపు కౌంటర్



**కర్నూలు మున్సిపల్, మార్చి18, ప్రభాతవార్తః** నగరపాలక కార్యాలయంలో ఆస్తిపన్ను, తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్‌ల రుసుముల చెలి ్లంపునకు పన్ను వసూలు కే ంద్రం వద్ద జనతాకిడి రోజు రోజుకు పెరుగుతూ వస్తుండడంతో అదనపు కౌంటర్ ఏర్పాటు చేసినట్లు నగరపాలక కార్యాలయ మేనేజరు ఎన్ చిన్నరాముడు తెలిపారు. ఈమేరకు మంగళారం అదనపు కౌంటర్‌ను మేనేజర్ పరిశీలించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ పన్ను చెల్లింపుదారులు నిరీక్షించకుండా త్వరగా పన్నులు చెల్లించెందుకు వీలుగా అదనపు కౌంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నగర ప్రజలు కార్యాలయంలోనే కాకుండా సంబంధిత సచివాలయాల్లో, అన్‌లైన్‌సైతం ఆస్తిపన్ను, తాగునీటి చార్జీలు చెల్లించవచ్చున్నారు. కార్య క్రమంలో ఆర్ఐ భార్గవ్, సిబ్బంది వినోద్, తారక్ తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎల్.ఓ.లకు శిక్షణా కార్యక్రమం



**నందికొట్కూరు, మార్చి 18, ప్రభాతవార్త:** ఈసిఐ, సి.ఈ.ఓ.ఏపి మరియు డి.ఈ.ఓ, ఆదేశాల మేరకు 136 (ఎస్సీ) నియోజకవర్గంలో ఓటరు నమోదు అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి నాగజ్యోతి ఆధ్వర్యంలో బి.ఎల్.ఓ. లకు శిక్షణా నిర్వహించారు. మంగళవారం పట్టణం లోని అలువాల సత్రంలో జరిగిన ఈ ఓటర నమోదుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు తహసిల్దార్ బి.శ్రీనువాసులు, మిడుతూరు తహసిల్దార్ శ్రీనువాసులు, జూపాడుబంగ్లా తహసిల్దార్ చంద్రశేఖర్‌నాయక్, పగిడ్యాల తహసిల్దార్ శివరాముడు, పాములపాడు తహసిల్దార్ శుభద్రమ్మ, కొత్తపల్లి తహసిల్దార్ ఉమావాణి, డిప్యూటి తహసిల్దార్ సత్యనారాయణ, బి.ఎల్.ఓ.లు పాల్గొన్నారు.

## ఖోఖో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా టైగర్‌బాబు

**: ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా**



**ఆత్మకూరు, మార్చి18, ప్రభాతవార్త:** ఖోఖో అసోసియేషన్ ఏర్పాటు చేసిన్నట్లు ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు మహెబుబ్‌లు తెలిపారు. మంగళవారం పట్టణంలోని కేవికే స్టేడియంలో ఖోఖో గౌరవ అధ్యక్షులు టైగర్‌బాబు, అధ్యక్షులు మహెబుబ్, ఉపాధ్యాక్షులు ప్రసాద్, కార్యదర్శి బాష, కోశాధికారి సతీష్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఖోఖో శిక్షణ తీసుకొనే ప్రతి విద్యార్థికి ఉచితంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. క్రీడాకారుల శిక్షణ నిమిత్తం శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో ఉచిత శిక్షణ తీసుకునే వారికి హస్టల్ వసతి ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్‌క్లబ్ సలహదారులు మోమిన్ మునీర్‌బాష, తైక్వాండో గౌరవ అధ్యక్షులు నాయబ్ సయ్యద్ అసదుల్లా, సామన్న, కరిముల్లా, బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలలో కన్న అన్నదానం చాలా గొప్పది



**ఆస్పరి, మార్చి 18, ప్రభాతవార్త:** అన్ని దానాల కన్న అన్నదానం చాల గొప్పదని శ్రీపంచలింగేశ్వరస్వామి ఆశ్రమ గురువు శ్రీనివాసనాయన తెలిపారు. మంగళవారం మంగళవారం మండల పరిదిలోని చిన్నహోతూరు గ్రామ పొలిమేరలో బాట మారెమ్మవ్వ దేవాలయం వద్ద గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కర్ణాటక నుంచి శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్ళే భక్తులకు అన్నదానం చేస్తారు. ఆలయంలో అమ్మవారికి, శివుడుకి ప్రత్యేక పూజలను బిణగేర గ్రామ శ్రీపంచలింగేశ్వరస్వామి ఆశ్రమ గురువు శ్రీనివాసనాయన ఆధ్వర్యంలో చేస్తారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవరుచుకోవాలన్నారు. అనంతరం గురువును శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోంకామధు, మల్లేష్, సోమశేఖర్, రాముడు, వెంకటేష్, గోపాల్, లక్ష్మన్న, రాజేంద్ర, మహనంది, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**: మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి**




**ఆత్మకూరు, మార్చి18, ప్రభాతవార్త:** వివిద పంటలలో సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, డిఆర్‌సి ఏఓ హేమలతలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కురుకుంద, కొట్టాలచెరువు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలోని రైతులు రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రీ నందు రిజిస్ట్రేషన్ చేయించుకొని ఐడి నెంబరు పొందవలసినదిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవడం వలన రైతులకు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ఎరువులు సబ్సిడి తదితర పథకాలు పొందవచ్చు అని తెలియజేశారు. రైతులు తప్పని సరిగా భూసార పరీక్ష చేయించుకోని ఉదజని సూచిక ఆధారంగా పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. పంట మార్పిడి యెక్క ఉపయోగాలను రైతులకు తెలిపారు. పంట విత్తె సమయం, రకాల ఎంపిక యాజమాన్య పద్ధతుల పైన దిగుబడి ఆధారపడి ఉంటుందని రైతులకు తెలిపారు. సేంద్రీయ, పచ్చిరొట్ట ఎరువులు వాడటం వలన భూసారం పెంచవచ్చు అని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జీవామృతం తయారిని రైతులకు అవగాహన కల్పించడం జరగింది. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ అధికారిణి అరుణ, వ్యవసాయ విస్తరణ అధికారి, రైతు సేవా కేంద్ర సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అవినీతిని అరికట్టండి.



**ఆదోని మార్చి 18 ప్రభాతవార్త:** పట్టణం లో ఉన్న ఆదోని సబ్ రిజిస్టర్ కార్యాలయ లో అవినీతికి అరికట్టండి అని జనసేన పార్టీ మండల అధ్యక్షులు తాహిర్వలి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఓపెన్ ప్లాట్ రిజిస్ట్రేషన్ కు ప్రభుత్వ చలానా కు అదనంగా వసూలు చేస్తున్న పరిస్థితులు ఉన్నాయి. ఆదోని సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలో ఎంతమంది కొరకు ఈ స్టాంప్ ఇవ్వటానికి అనుమతి ఇచ్చి ఉన్నారు. ఈ స్టాంప్ ధర ..100 కు అదనంగా ..30 ఎందుకొరకు వసూలు చేస్తూ ఉన్నప్పటికీ సబ్ రిజిస్టర్ మోనం ఎందుకు?. ఆదోని పట్టణం మరియు మండలం పరిధిలో ఏ గ్రామం ఏ ఏరియా పరిధిలో ప్రభుత్వం నిర్ణయించిన ధర ఏ విధంగా ఉన్నదో ధరల పట్టికను ఎందుకు బహిరంగంగా ప్రజలందరూ చూడటానికి బోర్డు ఏర్పాటు చేయలేదు. డాక్యుమెంట్ రైటర్ ఎంత ఎంత తీసుకోవాలి అనే నిబంధనలు ఎందుకు లేవు ఇప్పటివరకు ఆదోని సబ్ రిజిస్టర్ నిర్లక్షయం ఎందుకు చేస్తున్నారు. ఆదోని శాసనసభ్యులు గత రెండు నెలల క్రితం ఎలాంటి అదనపు చార్జీలు వసూలు లేకుండా చూడాలని ఆ విధంగా ఆదోని సబ్ రిజిస్టర్ కార్యాలయం ఉంటుందని చెప్పిన ఎందుకు పెడచెవిన పెట్టుకున్నారు. శాసనసభ్యులు అసెంబ్లీ సాక్షిగా కూడా చెప్పినటువంటి సందర్భాలు ఉన్నాయి ఇప్పటికైనా ఆదోని సబ్ రిజిస్టర్ వీలైనంత త్వరగా నియంత్రించేందుకు ప్రయత్నం చేయాలని కోరుచున్నాము. డిమాండ్స్ 1. ప్రతి రిజిస్ట్రేషన్ పై లంచాలు నిలిపివేయండి. 2. ఈ స్టాంప్ ధరకు పై డబ్బులు తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోండి. 3. డాక్యుమెంట్ రైటర్ ఎంత ఫీజు వసూలు చేయాలి. ప్రస్తుతం వసూలు చేస్తున్న దానిపై చర్యలు ఎందుకు లేవు 4. ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టిక (బోర్డు) ఏర్పాటు చేయండి. 5. ఈ స్టాంప్ దొరకక రైతులు ఇబ్బంది పడుతున్న పరిస్థితిని అరికట్టండి. 6. రిజిస్టర్ కార్యాలయానికి వస్తున్న ప్రజలకు త్రాగునీరు ఏర్పాటు చేయండి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మహేష్ భాష కృష్ణారెడ్డి రామిరెడ్డి రాజు గోవిందు శ్రీనివాసులు నబి రసూల్ వీరేష్ తదితరు పాల్గొన్నారు

## నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యం

**కొత్తపల్లె, మార్చి 18, ప్రభాతవార్తః** గ్రామీణులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని విద్యుత్‌శాఖ ఎస్ఈ సుధాకర్ కుమార్ అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని గోకవరం విద్యుత్ ఉప కేంద్రంలో సరఫరా 33/11 కెవి నుంచి 24 గంటల త్రీ ఫేస్ 11 కెవి సరఫరాగా మారుస్తు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణులకు ఏ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఈఈ శంకర్, డిఈఈ రామసుబ్రమణ్యం, ఎఈ అబ్దుల్ అబిద్ తదితరులు పాల్గొన్నారు.

## 21న కోసిగి పంచాయితీ వేలాలు..

**కోసిగి, మార్చి 18, ప్రభాతవార్త**



మేజరు గ్రామ పంచాయితీకి ఆదాయ వనరులు, ప్రతిఫలమిచ్చు వ్యాపారములకు సంబందించి 2025-26 ఆర్థిక సంవత్సరంనకు గాను వేలాలను ఈ నెల 21వ తేది శుక్రవారం ఉదయం 11 గంటలకు బహిరంగంగా మేజరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మేజరు గ్రామ కార్యదర్శి తిరుమలేశ ్వరరెడ్డి మంగళవారం విలేకర్లకు తెలిపారు.. గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ అధ్యక్షతన ఈ వేలం పాటలు నిర్వహించబడుతాయన్నారు.. ఇక ఈ వేలాలలో పాల్గొను వారు వారపు సంత మార్కెట్‌కు(ఇందులో పశువుల సంత లేదు), బండిమెట్టకు రెండు వేలాలకు సంబందించి ఒక్కొక దానికి డిపాజిట్ కింద రూ.50వేలు ప్రకారం, అలాగే ఆస్థి ధృవీకరణను రూ.2 లక్షలకు పెట్టాలన్నారు. దీనితో పాటు చిన్న, పెద్ద కమేలాలకు సంబందించి కూడా డిపాజిట్ రూ. 5వేలు వీటితో పాటు ఆస్థి ధృవీకరణ కింద రూ.25వేలను ఉంచాలన్నారు. గ్రామ పంచాయితీ నోటిఫికేషలోని షరత్తులకు, నిబంధనలకు లోబడి వేలంపాటదారులు వేలం పాటలో పాల్గొనవచ్చాన్నారు. ఈ వేలంలో పాటలు దక్కించుకున్న వారు పాడిన మొత్తంను ఒకే సారి పంచాయితీకి చెల్లించవలెనని, ఇతర వివరాలకు పంచాయితీ కార్యాలయపు పనివేళల్లో సంప్రదించాలని సూచించారు. ఈ వేలాలను దక్కించుకున్న వారు 2025 ఏప్రిల్ 1 తేది నుండి 2026 మార్చి 31 వరకు వేలాలను కొనసాగించాల్సి ఉంటుందని తెలిపారు..

## ప్రతిరోజు సాధన చేస్తే మంచి ఫలితాలుంటాయి

**కర్నూలు హాస్పిటల్, మార్చి 18, ప్రభాతవార్తః**

ప్రతిరోజు సాధన చేస్తే మంచిఫలితాలు ఉంటాయని క్రీడాపోటీల్లో పాల్గొంటే భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కర్నూలు జిల్లా హాకీజట్టు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని విజేతలుగా తిరిగిరావాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు అన్నారు. మంగళవారం ఎస్టీబిసి కళాశాల హాకీ కర్నూలు ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ హాకీ బాలుర ఎంపిక పోటీల్లో పాల్గొని ప్రతిరోజు సాధన చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. కర్నూలు జిల్లా హాకీ కార్యర్శి దాసరి సుధీర్ మాట్లాడుతూ ఎంపికైన కర్నూలు జట్టు ఏప్రిల్ 6 నుండి 9 వరకు సత్యసాయి జిల్లా ధర్మవరంలో జరిగే 15వ హాకీ ఆంధ్రప్రదేశ్‌జూనియర్ హాకీ అంతర్ జిల్లా పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా హాకీ సంఘం ఉపాధ్యక్షులు ప్రవీణ్ సభ్యులు, ఆరుణ్, రవికుమార్‌లు పాల్గొన్నారు.

## ఏపి మోడల్‌స్కూల్ పగిడ్యాలలోని జూనియర్ కళాశాలలో చేరుటకు దరఖాస్తుల స్వీకరణ

– ప్రిన్సిపాల్ సుజన



**పగిడ్యాల, మార్చి 18,ప్రభాతవార్త :** ఏపి మోడల్‌స్కూల్ పగిడ్యాలలోని జూనియర్ కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుజన తెలిపారు. మంగళవారం ప్రిన్సిపాల్ సుజన మాట్లాడుతూ ఈ నెల 17వతేదీ నుండి విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చనీ అన్నారు. కళాశాలలో ఎంపీసి, బైపీసి, సీఈసి ఎంఈసి కోర్సులలో ప్రవేశాలు కల్పించడంతో పాటు ఆంగ్లమాధ్యమాలలో పూర్తిగా ఉచితంగా విద్యాబోధన అందిస్తామన్నారు. ప్రైవేట్, ప్రభుత్వ, పాఠశాలలో10వ తరగతి ఉత్తీర్ణులైన ఎస్ఎస్‌సి 2025-పరీక్షలలో హాజరైన విద్యార్థులు తప్పకుండా దరఖాస్తులు చేసుకోవచ్చాన్నారు. ఈ నెల 17 నుండిమేనెల 22 వతేదీవరకు దరఖాస్తులు చేసుకో వచ్చనీ ఓసి, బీసీ, ఈడబ్ల్యుఎస్, విద్యార్థులు రూ.200లు, ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు రూ. 150లు దరఖాస్తు రుసుము చెల్లించి జర్నల్ నెంబరు ఆధారంగా వెబ్‌సైట్ నందు ధరఖాస్తు సమర్పించాల న్నారు. మార్కుల మెరిట్, రిజర్వేషన్,రూల్స్ ప్రకారం ప్రవేశాలు కల్పించడం జరుగుతుందన్నారు. దూరప్రాంత విద్యార్థినీలకు హస్టల్ వసతివుందనీ ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని సబ్జక్టులకు అనుభవం పొందిన నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యాబోధన, ప్రైవేట్ కళాశాలలకుధీటుగా విద్యాబోధన, ఉత్తీర్ణతశాతం వస్తుందన్నారు.విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలుభోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ప్రిన్సిపాల్ సుజన కోరారు.

## అలూరు అభివృద్దే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**ఆలూరు,మార్చి 18,ప్రభాతవార్త:**



ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి తెలుగుదేశం పార్టీతేనే సాధ్యం అని నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ తనయుడు యువనాయకుడు గిరిమల్లేష్‌గౌడ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని అర్‌అండ్‌బీ కార్యాలయం ముందు ఉన్న ప్రధాన రహదారికి తారు రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అలూరు అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, అలాగే మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవైశ పెట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలో రహదారులు పనులు చేపట్టడంతో ఆటో డ్రైవర్లు, వ్యాపారస్తులు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సూరి,రాము,నరసప్ప, వన్నూరంవలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపండి

–జిల్లా వ్యవసాయాధికారి మురళీక్రిష్ణ



**రుద్రవరం, మార్చి 18, ప్రభాతవార్త :** రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగు ్గచూపి అనారోగ్యాన్ని దూరం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి మురళికృష్ణ సూచించారు. మండలంలోని తిమ్మనపల్లె, హరినగరం గ్రామాల్లో నిర్వహిస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందరర్భంగా మురళికృష్ణ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రసానియక ఎరువుల వినియోగం రోజురోజుకు అధికమవుతున్నదన్నారు. ఎరువుల వినియోగాన్ని తగ్గించే దిశగా రైతులు వివిధ కార్యక్రమాలో పాల్గొని వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలన్నారు. రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రీయ ఎరువులను వాడాలని సూచించారు. సొంతభూమి కలిగిన ప్రతి రైతు విశిష్టగుర్తింపు నెంబరు కొరకు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి నమోదు చేసుకోవాలని మురళీకృష్ణ సూచించారు. ఎపిఎన్‌సిఎఫ్ అధికారి నరేంద్రారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంలో సుస్థిర దిగుబడులు సాధించుటకు ప్రకృతి వ్యవసాయమే మార్గమన్నారు. నేల ఆరోగ ్యం, ప్రజారోగ్యం కాపాడుకునేందుకు ప్రకృతి వ్యవసాయం దోహదపడుతుందన్నారు. ప్రతి రైతు తనకు ఉన్న పొలంలో కొంత భాగం ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉత్సాహవంతమైన రైతులకు తగిన శిక్షణ ఇస్తామని నర్రేందారెడ్డి తెలిపారు. ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ వ్యవసాయ సహాయసంచాలకులు రాంమోహన్‌రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలోని రైతులు విత్తనోత ్పత్తి కొరకు పంటలు పండించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టి గ్రామరైతులు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సుమతి, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు, ఫహీమా, తబస్సుమ్, రైతుసేవాకేంద్రాల సిబ్బంది, గ్రామరైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కారించడంలో ప్రభుత్వం విఫలం



**ఆస్పరి,మార్చి 18,ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కారించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ ఆరోపించారు. సిపిఎం ప్రజా చైతన్య యాత్ర సంధర్భంగా మంగళవారం స్తానిక పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ చేసి రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేసి తహాసిల్దార్ రామేశ్వరెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు మండలంలో ఏ గ్రామంలో చూసిన నీటి సమస్య అధికంగా ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ఎదురుచూస్తున్నారని అయితే ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు అయిన పరిష్కారించలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన మహిళలకు ఉచిత బస్సు. నెలకు రూ,1500లుఇవ్వాలన్నారు.కర్నూలు జిల్లాలోని వెనుకబడిన ఆస్పరి మండలంలో 33 గ్రామాలలో సిసి రోడ్లు.డ్రైనేజీ కాలువలుఏర్పాటు చేయాలన్నారు.యటకల్లు నుంచి తోగలగల్లు,తుగనగల్లు గ్రామాలకు కారుమంచి నుండి డి.కోటకొండ, మలుగుందం వరకు బీటి రోడ్డు వేయాలని, అలాగే మత్తుకూరు,వెంగళాయిదొడ్డి,చెరువులకు పందికోన రిజర్వాయర్ నుంచి నీళ్ళు మళ్ళించి ప్రజల కష్టాలను తొలగించాలని డిమాండ్ చేశారు.స్థలాలు లేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని,భూమిలేని వారికి భూమి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు రంగస్వామి, రామాంజనేయులు,మధుసూధన్‌రెడ్డి, ఈరన్న,మసాలరవి, తిప్పన్న,మల్లేష్,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటిస్తే మామిడిలో మంచి దిగుబడి

**రుద్రవరం, మార్చి 18, ప్రభాతవార్త**



మామిడికి సంబంధించి జాగ్రత్తలు పాటిస్తే మంచి దిగుబడి పొందవచ్చునని మహానంది ఉద్యాన పరిశోధనా శాస్త్రవేత్త దీప్తి సూచించారు. మండలకేంద్రమైన రుద్రవరం తెలుగుపేట కాలనీలో మంగళవారం మామిడిలో పూతదశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటదిగుబడి, నాణ్యత పెంచే విధానాల గురించి ఆమె రైతులకు తెలియజేశారు. మామిడిపంటలో కోతతర్వాత, కొమ్మల కత్తరింపు,ఎరువుల యాజమాన్యం, పూతపిందెలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పంటకోత దశలో దిగుబడి నాణ్యతను పెంచే విధానాలను దీప్తి వివరించారు. ఉద్యాన అధికారి శ్రీధర్ మాట్లాడుతూ మామిడి సమగ్రసస్యరక్షణ పద్దతుల్లో పండు ఈగ నివారణ చర్యలను, కాయకు కవర్లు కట్టే విధానం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం సిబ్బంది, రైతుసేవాకేంద్రం, రుద్రవరం ఫణీంద్ర, ఎంపి యువరాజు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## భూములు కలిగిన రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

– ఏఓ హేమసుందర్‌రెడ్డి



**గడివేముల, మార్చి18, ప్రభాతవార్త;** భూములు కలిగిన ప్రతిరైతు తప్పనిసరిగా విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి(ఏఓ) హేమసుందర్‌రెడ్డి రైతులు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి మండలంలోని కొరటమద్ది, దుర్వేసి గ్రామాల్లో మంగళవారం ఏఓ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులకు రైతు గుర్తింపు విశిష్ట నమోదుపై అవగాహన కల్పించారు. యాంత్రీకరణపైన మండలానికి రూ.9 లక్షలు సబ్సిడీతో తైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ పనిముట్లు, బ్యాటరీ స్ప్రేయర్లు రావడం జరిగిందన్నారు. కావాల్సిన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు అభ్యర్థులకు మెయిన్స్‌ఎగ్జామ్ నిర్వహించాలి



**నంద్యాల హాస్పటల్,మార్చి 18,ప్రభాతవార్త:** రోర్టులో ఉన్న హియరింగ్ కేసును వేగంగా పరిష్కారించి కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్ ఎగ్జామ్ నిర్వహించాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోలీసు అభ్యర్థులతో శాంతియుతంగా భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న, జిల్లా అధ్యక్షులు మధుశేఖర్, పట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతు వైకాపా హాయాంలో పోలీసు కానిస్టేబుల్ నోటిఫికేషన్ 2022 నవంబర్ 28న విడుదల చేశారనిచ, 2023లో జనవరి 22న ప్రిలిమ్స్ పరీక్షకు 4592 మంది హాజరయ్యారు.2024 డిసెంబర్ 1 నుండి 25 వరకు ఈవెంట్స్ జరిగాయి. మెయిన్ ఎగ్జామ్ నిర్వహించడానికి ఇంత వరకు ప్రభుత్వం నుండి ఎటువంటి సమాధానం లేదన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారే తప్ప కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అయిన నిరుద్యోగుల గురించి ఆలోచించడం లేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పంధించి మెయిన్ ఎగ్జామ్ నిర్వహించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులనను సమీకరించి ఛలో విజయవాడ కార్యక్రమం చేపడతామని ఆయన తెలిపారు. అనతంరం జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌కు వినతి పత్రం అందజేశారు.

## దొర్నిలక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం



**రుద్రవరం, మార్చి 18, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన రుద్రవరం అటవీసమీపంలో వెలసి కోరిన కోరికలు కొంగుబంగారమై తీర్చేస్వామిగా భక్తులు భావిస్తున్న నిత్యం వైకుంఠ ద్వార దర్శనమిస్తున్న దొర్ని లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి నంద్యాలకు చెందిన శ్యామల ప్రైవేటు వైద్యశాల వైద్యులు బిఎస్.శ్యామల, బి.ఎస్.సంజీవలు మంగళవారం నిర్వాహకులు కానాల ఈడిగనరసింహులు, గాంతిబండలశ్రీను, ఓబులయ్య, దస్తగిరిలకు రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన దాతలకు ఎల్లవేళలా లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని స్వామిని వేడుకుంటున్నామన్నారు. దాతలు ముందు వచ్చి ఆలయ అభివృద్ధిలో భాగస్వాము ్యలు కావాలని వారు కోరారు.

## రుణాలను రెన్యూవల్ చేసుకోవాలి

– సీఈఓ ఆదినారాయణ



**గడివేముల, మార్చి18, ప్రభాతవార్త;** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తీసుకున్న పంట రుణాలను, రైతు నేస్తం, రైతు మిత్ర రుణాలకు సంబంధించి వడ్డీ మొత్తాన్ని ఈనెల 25వ తేదీలోగా చెల్లించాలని సీఈఓ సి.ఆదినారాయణ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ రైతులు రుణాలను రెన్యూవల్ చేసుకుంటే కొత్త రుణాలను పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. మొండి బకాయిలు పెట్టకూడదని, ఎప్పటికప్పుడు రుణాలను చెల్లించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## కుట్టు మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

**సిబెళగల్, మార్చి18, ప్రభాతవార్త:** కుట్టు మిషన్లు, కుట్టు శిక్షణ కోసం సిబెళగల్ మండలంలో అర్హత, ఆసక్తి గల మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సిబెళగల్ మండల ఎంపిడివో రాణెమ్మ తెలిపారు. ఆమె మాట్లాడుతూ సిబెళగల్ మండల కేంద్రంలోని బీసీ, ఈబీసీ, కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, కాపు కులాల్లోని 18 నుండి 50 సంవత్సరాల వయస్సు ఉన్న మహిళలకు జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సంఘం లిమిటెడ్ వారు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లను పంపిణీ చేస్తుందని ఎంపిడివో రాణెమ్మ తెలియజేశారు. ఆసక్తి గలవారు సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ దగ్గర ఆధార్‌కార్డు, క్యాస్ట్, ఇన్‌కమ్, రేషన్‌కార్డుతో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

## ఆక్రమ నిర్మించిన షాపులను తొలిగించే వరకు పోరాటం.

: కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ.



**ఆదోని మార్చి 18 ప్రభాతవార్త.** ఆదోని మున్సిపాలిటీ 35వ వార్డు అమరావతి నగర్ మెయిన్ రోడ్డుకిరువైపులా మున్సిపాలిటీ స్థలములో కొంతమంది అక్రమంగా షెడ్లు వేసి బాడుగలకు ఇచ్చుకుని అక్రమ సంపాదనకు తెరలేపారని అమరావతి నగర్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు లలితమ్మ మున్సిపల్ కమీషనర్ కృష్ణనీ కలిసి రోడ్డు పైన అక్రమంగా షెడ్లువేసి పేదల ముక్కుపిండి బాడుగలు వసూలు చేసుకుంటున్నారని, అలా కాకుండా షెడ్లను మున్సిపాలిటీ వారు స్వాధీనం చేసుకుని నామ మాత్రపు బాడుగ కట్టించుకోవాలని లలితమ్మ మున్సిపల్ కమీషనరు గారిని కోరారు.కమీషనరు గారు వెంటనే స్పందించి తప్పకుండా షెడ్లను తొలగించడమా లేక స్వాధీనం చేసుకోవడమా అనేది రేపు పరిశీలన చేసి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇందుకు మున్సిపల్ కమిషనర్ కి లలితమ్మ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి సంస్థకు సహకరించండి

– అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ బాలచౌడయ్య



**ఆదోనిలీగల్, మార్చి18, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆదోని డివిజనల్ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ (ఏఏఓ) జి.బాలచౌడయ్య తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నెలనెల వారికి వచ్చిన విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించి అదనపు చార్జీల నుంచి ప్రతిఒక్కరూ విముక్తి పొందాలన్నారు. విద్యుత్ పొదుపు భవిష్యత్‌కు మదుపు అని అన్నారు. విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమన్నారు. చాలా జాగ్రత్తగా ప్రతి ఇంటిలో విద్యుత్‌ను వాడుకున్నట్లయితే విద్యుత్ బిల్లులు కూడా తగినంతగా వస్తాయన్నారు. పట్టణంలోని ప్రధాన వీధులు, రోడ్లలో వీధిలైట్లు రాత్రి, పగలు వెలగకుండా ఆయా సంబంధిత లైన్‌మెన్‌లు చూడాలని సూచించారు.

## పిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా అధికారి



**మంత్రాలయం,మార్చి 18,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో ఉన్న పిహెచ్‌సిని జిల్లా మలేరియా అధికారి నూకరాజు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.మలేరియా వ్యాధి వివరాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.రికార్డులు పరిశీలించారు.ల్యాబ్‌ను పరిశీలన చేశారు.ల్యాబ్ టెక్నిషియన్‌కు సలహాలు,సూచనలు చేశారు.అనంతరం రాంపురం గ్రామంలో బోధకాల వ్యాధితో బాధపడుతున్న రవిచంద్ర అనే పేషెంట్ వద్దకు వెళ్ళారు.గాయాన్ని మాన్పించడానికి అవసరమైన విధానాన్ని ఆయనకు తెలియజేశారు.అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు.కావున వైద్యాధికారులు ఎల్లప్పుడూ గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి డా.గోవిందమ్మ,డా.సురేష్,సబ్‌యూనిట్ ఆఫీసర్ నరసింహులు,సూపర్‌వైజర్ మాధవస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి హోలియ దాసరి కాలనీలో అన్నదానం

**వెల్దుర్తి,మార్చి18,ప్రభాతవార్త**



వెల్దుర్తి పట్టణ సమీపంలోని జాతీయరహదారి ప్రక్కన ఉన్న హోలియ దాసరి కాలనీలో సాయంత్రం మదార్‌పురం గ్రామసర్పంచ్ రాంభూపాల్‌రెడ్డి,హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం చేశారు.రాంభూపాల్‌రెడ్డి తన ఇంటిలో జరిగిన కార్యానికి సంబంధించి తయారుచేసిన వంటకాలను నిరుపేదలకు అందజేయాలని తలంచి హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హారిసింహానాయుడుకు సమాచారం ఇచ్చారు.దీంతో ఆయన తన సొసైటీ సభ్యులతో కలిసి మదార్‌పురం గ్రామానికి వెళ్లి ఆ ఆహారాన్ని (వంటకాలను) వెల్దుర్తికి తీసుకువచ్చి హోలియదాసరి కాలనీలో ఉన్న నిరుపేదలకు అందించారు.ఆకలితో ఉన్న తమకు అన్నదానం చేసిన దాతకు,హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులకు ఆ కాలనీలోని నిరుపేదలకు కృతజ్ఞతలు తెలిపి చల్లగా ఉండాలని దీవించారు.ఈ సందర ్భంగా హరిసింహనాయుడు మాట్లాడుతూ ఎవరైనా సరే ఆహారాన్ని వృధా చేయకుండా ఇలా నిరుపేదల ఆకలిని తీర్చాలని కోరారు.దాత మదార్‌పురం గ్రామసర్పంచ్ రాంభూపాల్‌రెడ్డికి ఆయన అభినందించారు.ఈ అన్నదానం మహాదానం అని పుణ్యకార్యమన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు గోపినాథ్‌నాయుడు, దేవా,మహేష్,ఈశ్వరయ్య,అంజి తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించాలి

– పంచాయతీరాజ్ ఏఈ మల్లయ్యకు వినతిపత్రం



**పెద్దకడుబూరు,మార్చి 18,ప్రభాతవార్త :** మండలంలో ఆయా గ్రామాల్లో సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు తక్షణమే పదోన్నతులు కల్పించాలని సచివాలయ ఇంజనీరింగ్ సోసియేషన్ మండల కార్యదర్శి రంగన్న,జగతప్ప రాజు,శ్రావణి,మైత్రిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ల పదోన్నతులపై పంచాయతీరాజ్ మండల ఏఈ మల్లయ్యకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు ప్రభుత్వ కార్యాలయాల్లో శాఖను కేటాయించి పదోన్నతులకు అవకాశం కల్పించాలన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 800మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో పనిచేస్తున్నారని వీరందరు గత ఐదున్నరేళ్లుగా శాఖలో ప్రతిష్టాత్మకమైన పనులన్నింటిలో ముఖ్య పాత్ర పోషిస్తున్నట్లు వారు గుర్తు చేశారు. నేటివరకు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ప్రభుత్వం ఏ శాఖతో అనుసంధానం చేయకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా తమ సేవలను గుర్తించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ప్రభుత్వ శాఖకు అనుసంధానం చేసి పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉరుకుందు,భీమ రాయుడు,మాధవిలత,వంశీ,హర్ష తదితరులు పాల్గొన్నారు.

## తాటిపాడులో ఉపాధి పనులు కల్పిస్తాం- ఎంపిడిఓ



**జూపాడుబంగ్లా, మార్చి 17 , ప్రభాతవార్త**

జూపాడుబంగ్లా మండలంలోని తాటిపాడు గ్రామంలో కూలీలకు ఉపాది పనులు కల్పిస్తామని ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎంపిడిఓ గోపిక ్రష్ణ తెలిపారు. గ్రామంలో ఉపాది పనులు కల్పించాలని వైసిపి నాయకులు తరుణ్ కుమార్‌రెడ్డి, నాగార్జునరెడ్డిల ఆద్వర్యంలో సోమవారం ఉపాది కూలీలు ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం వినతి పత్రం సమర్పించిన విషయం తెలిసిందే. ఫీల్డ్ అసిస్టెంట్ లింగన్న గతంలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, అతనితో ఉపాది పనులు చేయించొద్దని మంగళవారం టిడిపి జిల్లా అధికార ప్రతినిదిజ గిరీశ్వరరెడ్డి, రాష్ట్ర యాదవ కార్పోరేషన్, మండల కన్వీనర్ డైరెక్టర్ కడియం పుల్లన్న యాదవ్, క ్రష్ణారెడిల ఆధ్వర్యంలో ఎంపిడిఓకు వినతి అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వైసిపి నాయకుల దౌర్జన్యాలకు పాల్పడితే సహించేంది లేదని హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా ఉపాదిపనులు కల్పించాలని మరోమారు కూలీలు ఎంపిడిఓకు వినతి అందజే శారు. ఈ సందర్బంగా ఎంపిడిఓ మాట్లాడుతూ పనులు కల్పించాలని కూలీలు డిమాండ్ ఉంటే చట్ట ప్రకారం పనులు కల్పిస్తామన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌కు సంబందం లేకుండా గ్రామంలో పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీంతో కూలీలు హర్షం వ్యక్తం చేశారు.

## బ్రాహ్మణుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

– బ్రాహ్మణ సంక్షేమ అధ్యక్షులు వెంకటరామరాజు



**మంత్రాలయం,మార్చి 18,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బ్రాహ్మణుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమసంఘం అధ్యక్షులు వెంకటరామరాజు అన్నారు. మంగళవారం మంత్రాలయంలో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం బ్రాహ్మణుల అభివృద్ధి,బ్రాహ్మణుల కార్పొరేషన్ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు.ప్రస్తుత ప్రభుత్వం అర్చకుల ధూప,దీప నైవేద్యాలకు రూ.5000 నుండి రూ.10,000 కు పెంచిందన్నారు.వేతనాలను సైతం రూ.10,000 నుండి రూ.15,000లు చేసిందన్నారు.అసెంబ్లీ సమావేశాల్లో బ్రాహ్మణ సంక్షేమానికి రూ.345 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.పేద బ్రాహ్మణ విధ్యార్థుల విదేశీ విద్యకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాగరాజుస్వామి,రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# పొట్ట కూటి కోసం వచ్చి.. మృత్యు ఒడిలోకి..!

- ఎల్ఎల్‌సీ కాలువలో మహిళ గల్లంతు...
- గాలింపు చర్యలు చేపట్టిన ఫైర్ సిబ్బంది, గజ ఈతగాళ్లు
- లభ్యమైన మహిళ మృతదేహం



**హాలహర్వి, మార్చి18, ప్రభాతవార్త;** రెక్కాడితే గానీ డొక్కాడని జీవితాలు వారివి. పొట్ట కూటమి కోసం కూలీ పనులకు వచ్చి మృత్యువుతో ఒడిలోకి ఓ మహిళా కూలీ చేరుకున్న ఘటన మంగలవారం మండలంలోని పచ్చారపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఆలూరు మండలం మొలగవల్లి గ్రామానికి చెందిన శ్రీదేవి(38) అనే మహిళ మంగళవారం గూళ్యం గ్రామానికి చెందిన చిదానంద అనే రైతు పొలంలో మిరప పంటను కోసేందుకు తోటి కూలీలతో పాటు శ్రీదేవి కూడా కూలీ పనికి వచ్చింది. మధ్యాహ్నం ఒంటి గంటకు తనపనులు ముగించుకుని ఇంటికి వచ్చే సమయంలో పచ్చారపల్లి దగ్గర కాళ్లు కడుక్కొని నీరు తాగాలని ఎల్ఎల్‌సీ కాలువలోకి దిగింది. ప్రమాదవశాత్తు కాలు జారి కాలువలోకి పడిపోయింది. గమనించిన తోటి కూలీలు కేకలు వేశారు. పక్కనే ఉన్న ఆటో డ్రైవర్ మునిస్వామి శ్రీదేవిని రక్షించేందుకు కాలువలోకి దూకాడు. శ్రీదేవిని పట్టుకుని బయటకు తీసుకురావాలని ప్రయత్నించాడు. అయినా ఆటో డ్రైవర్ మునిస్వామి ప్రయత్నం ఫలించలేదు. చేసేదేమి లేక మునిస్వామి నీటిలో నుంచి బయటకు వచ్చాడు. శ్రీదేవి ఆచూకీ మాత్రం లభించలేదు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న హాలహర్వి ఎస్ఐ చంద్ర, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కాలువలో గల్లంతైన శ్రీదేవి విషయాన్ని సా ్థనికులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐ చంద్ర వెంటనే ఫైర్ ఇంజన్ సిబ్బందికి, గజ ఈతగాళ్లను పిలిపించి శ్రీదేవి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాలువలో కొంత దూరంలో శ్రీదేవి మృతదేహం లభ్యమయ్యింది. మృతదేహాన్ని బయటకు తీశారు. అప్పటికే శ్రీదేవి మృతిచెందింది. పోస్టుమార్టం నిమిత్తం శ్రీదేవి మృతదేహాన్ని ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్ర తెలిపారు.

# పన్నులు చెల్లించకపోతే.. దుకాణాలు సీజ్..!

- గృహాలకు తాగునీటి కొళాయి కనెక్షన్ కట్
- శ్రీచక్ర హాస్పిటల్లో బ్యానర్లు, ప్లకార్డులతో నిరసన
- నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ



**కర్నూలు మున్సిపల్, మార్చి 18, ప్రభాతవార్తః** నగరపాలక సంస్థకు సంబంధించి అస్తిపన్ను, కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుములను త్వరితగతిన చెల్లించకపోతే వాణిజ్య సముదాయాల దుకాణాలను సీజ్‌చేస్తామని గృహాలకు తాగునీటి కొళాయి కనెక్షన్లను కట్‌చేస్తా మని నగర పాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ గృహా, వాణిజ్య దుకాణాల యజమానులను హెచ్చరించారు. చెన్నమ్మ సర్కిల్‌లోని శ్రీచక్ర హాస్పిటల్ నగరపాలకకు రూ.6.58 లక్షలు అస్తిపన్ను బకాయి చెల్లించేందుకు జాప్యంచేస్తుండడంతో మంగళవారం అనదనపు కమిషనర్ ఆధ్వర్యంలో రెవిన్యూసిబ్బంది ఆసుపత్రిలో బ్యానర్లు, ప్లకార్డులతో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అదన నపు కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అస్తి, వ్యాపారవాణిజ్య దుకాణాలు, సముదాయాలు కలిగిన ప్రతి పౌరుడు నగరపాలకకు సకాలంలో బాధ్యతా యుతంగా పన్నులు చెల్లించా లని ఇందులో నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదన్నారు. కార్యక్రమంలో ఆర్ఓ జునైద్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు జి ఎం శ్రీకాంత్, సచివాలయ అడ్మిన్లు తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరులో వైఎస్సార్ విగ్రహంకు నిప్పు

- విగ్రహం ఎదుట వైసీపీ నిరసన
- సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు



**కోడుమూరు, మార్చి 18, ప్రభాతవార్త ః** కోడుమూరు ప్రధాన రహదారిలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి గత రాత్రి గుర్తు తెలియని వ్యక్తలు నిప్పుపెట్టారు. మంగళవారం ఉదయం ఈ విషయం తెలుసుకున్న స్థానిక వైసీపీ నాయకులు విగ్రహం వద్దకు చేరుకొని పరిస్థిని పరిశీలించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడారు. గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహంకు పెట్రోల్ పోసి అంటించారన్నారు. ఈ విషయంను తాము జిల్లా వైసీపీ నాయకుల దృష్టికి పోతున్నట్లు తెలిపారు. అనంతరం ఈ సంఘటనపై వెంటనే విచారణ చేసే విగ్రహంకు నిప్పుపెట్టిన వారిని అదుపులోకి తీసుకొని అరెస ్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్, మండల వైసీపీ కన్వీనర్ రమేష్ నాయుడు,స్థానిక వైసీపీ నాయకులు బి.క్రిష్టారెడ్డి,సుబ్బారావు, గోపి,పుల్లయ్య,జగదీష్, రాజు,బజారి,వెంకటేశ్వర్లు,ఈరన్న,నాగప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు వైసీపీ శ్రేణులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# వేసవిలో తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి: సబ్ కలెక్టర్

వార్తకు స్పందన..



**ఆదోని మార్చి18 ప్రభాతవార్త :** సోమవారం వార్త జాతీయ దినపత్రికలో"దాహం దాహం" అనే శీర్షికన ప్రచురితమైంది అందుకు స్పందించి ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు అధికారుల సమావేశం నిర్వహించి వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని పత్రికల్లో ప్రచురితమైన సమస్యలను కూడా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో త్రాగునీటి సరఫరా అంశాలపై ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ....వేసవి కాలంలో త్రాగునీటి అవసరాలు పెరగనున్న దృష్ట్యా తగినన్ని చర్యలు ముందస్తుగా తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు తగినంత మోతాదులో త్రాగునీరు అందించేందుకు ప్రతి గ్రామంలో ఉన్న నీటి వనరులను పర్యవేక్షించాలన్నారు. చెరువులు, బోర్లు, ఓపెన్ వెల్స్, వాటర్ ట్యాంక్ లు వంటి నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో నీటి సరఫరా కొరత ఏర్పడితే తక్షణమే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, దీనికి అవసరమైన ప్రణాళికను అధికారులు సిద్ధం చేయాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామంలో పంచాయతీ అధికారులను అప్రమత్తంగా ఉంచి త్రాగు నీటి సమస్యలు తలెత్తిన వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్రాగునీటి సమస్య పై పత్రికల్లో వచ్చిన ప్రకటనలను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు తనిఖీ చేసి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు.కంట్రోల్ రూమ్ ఏర్పాటు.: గ్రామంలో త్రాగునీటి సమస్య ఏదైనా వస్తే డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్ గ్రామీణ నీటిపారుదల శాఖ వారి కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగినదని గ్రామంలో త్రాగునీటి సమస్య వస్తే క్రింది నెంబర్లకు 9704643236 , 7892264314 ఫోన్ నెంబర్స్ కాల్ చేసి త్రాగునీటి సమస్యను చెప్పవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ, డివిజన్ లోని ఎంపీడీవోలు, గ్రామీణ నీటి సరఫరా అధికారులు, పాల్గొన్నారు.

## పార్టీ కష్టపడిన వారిని గుర్తిస్తుంది

: నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తా..



**హోళగుంద మార్చి18 ప్రభాతవార్త :** పార్టీలో కష్టపడిన వారికి పార్టీ గుర్తిస్తుందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప అన్నారు ఈ సందర్భంగా మంగళవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ హుళగుంద మండల పరిధిలోని, కొగిలతోట గ్రామానికి చెందిన బోయ యల్లప్పను వైఎస్ఆర్సిపి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు హుళగుంద మండల సెక్రెటరీగా బోయ ఎల్లప్పను ప్రకటించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా బోయ ఎల్లప్ప మాట్లాడుతూ పార్టీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఆలూరు ఎమ్మెల్యే బూసినేని విరుపాక్షి నాకు మద్దతు తెలిపిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులకు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు, పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు హుళగుంద మండలం సెక్రెటరీ బోయ ఎల్లప్ప ఎన్నుకోవడం హుళగుంద మండలంలోని వైయస్సార్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని,వైయస్సార్ పార్టీలో సైనికుడిలా పనిచేస్తానని బోయ ఎల్లప్ప తెలిపారు...

## ఇద్దరు మైనర్ బాలికల అదృశ్యం

**మంత్రాలయం, మార్చి 18, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలిస్ స్టేషన్ పరిధిలోని ఓగ్రామంలో ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యమయ్యారు.ఈ సంఘటన సోమవారం జరిగినట్లు గ్రామస్తులు చర్చించుకుం టున్నారు. ఇద్దరు బాలికలు కూడా చదువుతున్నట్లు తెలిసింది.ఈ బాలికల అదృశ్యానికి ప్రేమ వ్యవహారమే కారణమని తెలుస్తోంది.ఇందులో ఓ బాలికతో వెళ్ళిన యువకుడికి ఇప్పటికే మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతితో ఎంగేజ్‌మెంట్ జరిగినట్లు సమాచారం.ఈ బాలికల అదృశ్య సంఘటనలో గ్రామానికి చెందిన కొంతమంది యువకుల పాత్రకూడా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ విషయంపై మంత్రాలయం ఎస్ఐ శివాంజిల్‌ను వివరణ కోరగా ఓ బాలిక హాస్టల్‌లో ఉంటూ అదృ శ్యం కాగా మరో బాలికమాత్రం గ్రామంనుండే అదృశ్యమైనట్లు తెలిపారు.అయితే గ్రామానికి చెందిన యువతి మాత్రం మేజర్ అయినట్లు పేర్కొన్నారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## ఉపాధి పనులపై ప్రజావేదిక

- రూ.3.17లక్షల నిధులు గోల్‌మాల్
- రికవరీకి ఆదేశించిన అధికారులు - రూ.93వేలు పెనాల్టీ



**పెద్దకడుబూరు, మార్చి 18, ప్రభాతవార్త** మండలంలో గత సంవత్సర కాలంలో ఆయా గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ బృందం సామాజిక తనిఖీ చేపట్టారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఎంపిడిఓ కార్యాలయం ముందు ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డ్వామా పిడి రమణయ్య,ఏపిడి చంద్రశేఖర్‌లు హాజరయ్యారు. వీరి ఆధ్వర్యంలో ప్రజావేదిక చేపట్టారు. సామాజిక తనిఖీ బృందం గుర్తించిన ఉపాధి పనుల అక్రమాలు,అవకతవకలపై పంచాయతీల వారిగా చదివి వినిపించారు. చిన్నతుంబళం,గవిగట్టు,బాపులదొడ్డి,గంగులపాడు,హనుమాపురం, ముచ్చుగిరి,తారాపురం,జాలవాడి,హెచ్ మురవణి,కల్లుకుంట,పీకలబెట్ట పంచాయ తీల్లో రూ.3లక్షలకుపైగా నిధులుగోల్‌మాల్ చేశారని అందుకు సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్లు నిధులు తక్షణమే ప్రభుత్వానికి రికవరీ చేయాలని లేకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు హెచ్చరించారు. అలాగే పెనాల్టీ రుసుం కింద రూ.93వేలు విధించారు. ప్రభుత్వం చేపట్టిన ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయని భవిష్యత్తులో అక్రమాలు జరుగకుండ పకడ్బందీగా ఉపాధి పనులు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగరాజు,ఏపిఓ చంద్రశేఖర్,సంబంధిత శాఖల అధికారులు,సామాజిక తనిఖీ బృందం,ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న గృహాలకు అదనపు ఆర్థికసహాయం విడుదల

- హౌసింగ్ డిఇ విజయ్‌కుమార్
- ఎస్సీ,ఎస్టీ,బిసి లబ్ధిదారులకు నిరా ్మణంలో ఉన్న గృహాలకు అదనపు ఆర్థికసహాయం..



**వెల్దుర్తి, మార్చి18, ప్రభాతవార్త** ఏపిఎస్‌హెచ్‌సిఎల్ పిఎంఎవై1.0 కింద ఎస్సీ,ఎస్టీలు,బిసి లబ్ధిదారులకు నిర్మాణంలో ఉన్న గృహములకు యూనిట్ ఖర్చుకు అదనంగా అదనపు ఆర్థికసహాయం విడుదల చేసినట్లు ఏపిఎస్‌హెచ్‌సిఎల్ ఎండి రాజాబాబు ,ఐఎఎస్ ఉత్తర్వులు ఇచ్చినట్లు హౌసింగ్ డిఇ విజయ్‌కుమార్ తెలిపారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఎంపిడిఓ సుహాసినమ్మ అధ్యక్షతన ఇంజనీర్అసిస్టెంట్లు హౌసింగ్ వర్క్‌ఇన్‌స్పెక్టర్లు,సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన హౌసింగ్ డిఇ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్సీ,బిసి లబ్ధిదారులకు రూ.50వేలు,ఎస్టీలకు రూ.75వేలు, పివిటిజిలకు రూ.1లక్ష వరకు మంజూరు చేయబడిన అదనపు ఆర్థికసహాయం అందించడానికి ప్రభుత్వం అనుమతిని మంజూరు చేసిందన్నారు.అదనపు ఆర్థికసహాయం 4 దశలో ్ల లబ్ధిదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుందన్నారు.ఇళ్లు కట్టు ్కోలేక ఇబ్బందులు పడి నిర్మాణంలో ఉన్న గృహాలకు అదనపు ఆర్థికసహాయంను ప్రభుత్వం అందించనున్నట్లు ఆయన తెలిపారు.ఆగిపోయిన ఇళ్లు త్వరిత గతిన పూర్తయ్యేలా హౌసింగ్ అధికారులు,సిబ్బంది లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏఇ బాలక్రిష్ణ,ఇంజనీర్ అసిస్టెంట్లు,వర్క్‌ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరు గ్రామంలోకి భారీ వాహనాలకు ప్రవేశం లేదు

- పెద్దమ్మ జాతరలో భారీ వాహనాల మళ్లింపు

**బనగానపల్లె, మార్చి18, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పరిధిలోని టంగుటూరు గ్రామం నందు బుధవారం నుండి జరగనున్న పెద్దమ్మ జాతర సందర్భంగా వాహనాల రద్దీ ఏర్పడకుండా గ్రామంలోనికి రాకుండా భారీ వాహనాలను మళ్లింపు చేసినట్లు నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఈ వాహనాల మళ్లింపు కార్యక్రమం 19వ తేది ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ట్రాఫిక్ డైవర్షన్ చేస్తున్నట్లు చెప్పారు. భారీ వాహనాలైన లారీలు, టిప్పర్లు బనగానపల్లె వైపు నుండి నంద్యాలకు టంగుటూరు గ్రామం మీదుగా కాకుండా పాణ్యం వైపు నుండి వెళ్లాలని తెలిపారు. అదే విధంగా నంద్యాల నుండి బనగానపల్లెకు టంగుటూరు మీదుగా కాకుండా పాణ్యం వైపు నుండి వెళ్లాలని ఆయన తెలిపారు.

## హాస్టల్ లో జరిగిన పనులను పరిశీలించిన జేడి

- వార్తకు స్పందన



**పత్తికొండ, మార్చి 18, ప్రభాతవార్త:** ఇటీవలే వార్త దిన పత్రికలో హాస్టళ్లలో మేజర్ మైనర్ పనుల మరమ్మత్తు పనులలో నాణ్యత లోపించిందని అవినీతి జరిగిందని ప్రచరించడం జరిగింది. దీంతో మంగళవారం జాయింట్ డైరెక్టర్ రంగలక్ష్మి తనిఖీలు చేశారు. పట్టణంలోని మూడు హాస్టళ్ళను, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ బాలికల వసతి గృహాలను తనిఖీలు నిర్వహించారు. పనులు నాణ్యతతో ఉన్నాయా, ఎస్టీమేట్ ప్రకారం జరుగుతున్నాయని పరిశీలించి ప్రభుత్వ నిభంధనల మేరకు సక్రమంగా జరగాలని, నిధులు దుర్వినియోగం చేయకుండా సంభంధిత అధికారులు పర్యవేక్షించాలని ఆమె తెలిపారు.పిల్లలకు మెను ప్రకారం ఆహారం ఇవ్వాలని, మౌళిక వసతులను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో ఎస్‌ఢబ్ల్యూఓ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్లు సస్పెండ్

- నగదు రికవరీకి ఆదేశాలు జారీ చేసిన డ్వామా పీడీ
- మండలంలో నలుగురు ఫీల్డ్ అసిస్టెంట్‌లను సస్పెండ్ చేసిన జిల్లా అధికారులు

**కౌతాళం, మార్చి18, ప్రభాతవార్త;** మండలంలోని అవినీతికి పాల్పడిన నలుగురు ఫీల్డ్ అసిస్టెంట్‌లను తొలగిస్తూ జిల్లా అధికారులు, డ్వామా పీడీ చర్యలు చేపట్టారు. ఇటీవల ఆడిట్‌లో జరిపిన విచారణ మేరకు ఒక ఫీల్డ్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయాలంటే కనీసం రూ.10 వేలకుపైగా అవినీతి చేసినట్లు విచారణలో నిరూపణ జరగాలి. అంతకు మించి అవినీతికి పాల్పడితే జిల్లా అధికారులు సస్పెండ్ చేసి, సొమ్మును రికవరీ చేస్తారు. ఇందులో భాగంగా గుడికంబాలి ఫీల్డ్ అసిస్టెంట్ మారెప్ప రూ.74,585, చిరుతపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ నరసప్ప రూ.28664, లింగాలదిన్నె ఫీల్డ్ అసిస్టెంట్ రంగస్వామి రూ.72615, కౌతాళం ఫీల్డ్ అసిస్టెంట్ బి.లింగన్న రూ.10,3789 అవినీతికి పాల్పడినట్లు ఆడిట్‌లో బయటపడిందని, దీంతో వారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని ఏపీఓ బజారప్ప తెలిపారు.

## మహానందిలో విషాదం

- పెళ్లలు పడి ఒకరు మృతి, మరొకరిపరిస్థితి విషమం
- వసతిగృహాలు కూల్చివేస్తుండగా ఘటన



**నంద్యాల, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి** నంద్యాల జిల్లా మహానంది దేవస్థానంలో ఉన్న నాగనంది సదనం ఆవరణలోని వసతిగృ హాలను మంగళవారం కూలు స్తున్న సమయంలో విషాదం చోటుచేసుకుంది. నూతనంగా 50 వసతి గృహాల సముదాయాని ్న నిర్మించేందుకు ప్రస్తుతం ఉన్నవసతి గృహాలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా కూల్చి వేస్తుండగా పెళ్లలు పడి నంద్యాల మండలం పెద్దకొట్టాలకు చెందిన రాముడు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడి పరిస్థితి విషమంగా ఉన్న అదే గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.

# జాతీయ రహదారి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే విరూపాక్షి



**ఆలూరు రూరల్, మార్చి18, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలో నేషనల్ హైవే 167 జాతీయ రహదారి గత ఆరు సంవత్సరాల నుండి పనులు నిలిచిపోవడంతో పట్టణంలోని వ్యాపారస్తులు, వాహనదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే విరూపాక్షి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన నేషనల్ హైవే అధికారులతోపాటు జిల్లా పరిషత్ మరియు కలెక్టర్ దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లగా అధికారులు స్పందించి మంగళవారం నేషనల్ హైవే పనులు ప్రారంభించారు. దీంతో ఎమ్మెల్యే చొరవతో ఈ రోడ్డును పూర్తి చేయడంతో అక్కడ ఉండే వ్యాపారస్తులతోపాటు వాహనదారులు, హైవే పక్కన నివసించే ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మల్లికార్జున, కో కన్వీనర్ వీరేష్, యువనాయకులు రాజు, సాయికృష్ణ, కురువెల్లి వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల అలసత్వం వహించిన ఏపీఓపై క్రమశిక్షణా చర్యలు

- ఏపీఓకు షోకాజ్ నోటీసు జారీ చేసిన డ్వామా పీడీ



**కౌతాళం, మార్చి18, ప్రభాతవార్త;** కౌతాళం ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో ఏపీఓగా విధులు నిర్వహిస్తున్న బజారప్ప కర్నూలు డ్వామాపీడీ క్రమశిక్షణా చర్యలు చేపట్టారు. విధుల పట్ల అలసత్వం, తరుచూ విధులకు డుమ్మా కొట్టడం, జిల్లా అధికారులు నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్, జూమ్ మీటింగ్‌లకు హాజరుకాకపోవడం, ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడంతో సదరు ఏపీఓకు షోకాజ్ నోటీ జారీ చేస్తూ డ్వామా పీడీ ఉత్తర్వులు జారీ చేశారని ఎంపీడీఓ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## స్వాతి వేడుకలు



**బనగానపల్లె, మార్చి18, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలోని రవ్వలకొండ పై వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మిసమేత పావన నరసింహా స్వామి దేవస్థానం నందు మంగళవారం స్వాతి వేడుకలు జరిగాయని దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, ధర్మకర్త, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు, ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి ప్రత్యేకత ఏమనగా నవనరసిం హులు నవగ్రహాలకు వచ్చిన వాళ్లు ప్రదర్శన చేయడం, అభిషేకాలు, ప్రత్యేక పూజలు, ఆకు పూజలు మరియు అర్చనలు జరిగాయని తెలియజేశారు. ఇక మీదట దేవాలయం నందు హుండీ మరియు దక్షిణలు ఉండకూడదని ట్రస్ట్ నిర్ణయించినట్లు తెలిపారు.

# రాష్ట్రాల విభజనతో బాగుపడింది జగన్, కెసిఆర్ మాత్రమే

- రెండు తెలుగు రాష్ట్రాలకు చంద్రబాబు సేవలు అవసరం : బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి



**నందికొట్కూరు, మార్చి 18, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల విభజనతో తెలంగాణాలో కె.సి.ఆర్.పదేళ్ళు, ఆంధ్రప్రదేశ్‌లో వై.యస్.జగన్ అయిదేళ్ళు దోచుకొని బాగుపడ్డారని దీంతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని తన స్వగృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వ్యవస్థలను నాశనం చేసి రాష్ట్రంలో జగన్ మరియు ఆయన తొట్టిగ్యాంగ్ దోచుకొని రాష్ట్రాన్ని ఆర్థికంగా చిన్నాభిన్నం చేశాడని అలాగే తెలంగాణాలో కె.సి.ఆర్.అంతా కాజేసి అప్పుల ఊబిలో పెట్టాడని నేడు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాడని ఆయన ప్రజలకు వాస్తవాలు వివరిస్తున్నాడన్నారు. జగన్.కె.సి.ఆర్.ఇద్దరు తెలుగుజాతి ద్రోహులని బైరెడ్డి విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనకు ఉన్న అనుభవంతో జగన్ ఖాళీ చేసిన రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టడానికి 24 గంటలు కష్టపడుతున్నాడని, అయిదేళ్ళు జగన్ దోచుకోవడం తప్ప చేసింది ఏమిలేదని, ప్రశ్నించిన వారిపై గూండాయిజంతో కేసులు పెట్టడం, తొట్టి గ్యాంగ్‌తో ధౌర్జన్యం చేయిస్తూ రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆయన విమర్శించారు. ఆర్థిక ఇబ్బందులతో అప్పుల ఊబిలోకి కూరుకొని రెండు తెలుగు రాష్ట్రాలకు సమర్థవంతమైన నాయకుడుగా నారా చంద్రబాబు నాయుడు సేవలు ఆంధ్రప్రదేశ్‌కు, తెలంగాణాకు ఎంతో అవసరమని ఆయన తెలిపారు. అనంతరం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్.బైరెడ్డి శబరి ఢిల్లీలో ఉండడంతో ఆమె సూచనలతో లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితు దృష్ట్యా సి.ఎం.రిలీఫ్ ఫండ్ కింద మంజూరు అయిన కొత్తపల్లి గువ్వలగుంట్ల గ్రామానికి చెందిన గంధం మహేశ్వరి రూ.1.06.874లు, బండి ఆత్మకూరు మండలం ఏ.కోడూరు గ్రామానికి చెందిన దూదేకుల రఫిక్ రూ.1.24.076ల చెక్కులను లబ్ధిదారులకు బైరెడ్డి పంపిణి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తూ చేస్తున్న సి.ఎం.రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లాకలెక్టరు



**నంద్యాల, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి** నిరుపేదల ఆకలితీర్చి పేదప్రజలకు అండగా ఉండే అన్నా క్యాంటీన్‌ను జిల్లా కలెక్టరు రాజకుమారి ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజనవైద్యశాల సముదాయంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి ఆహారపదార్దాలు ఇస్తున్నారా, ఉదయం అల్పాహారానికి ఎంత మంది వస్తున్నారు. మధ్యాహ్నం, రాత్రి భోజనాలకు ఎంతమంది వస్తున్నా రన్న విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన ్లలో రోజువారీగా నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారపదార్థాలను ఇవ్వాలని కలెక్టరు సిబ ్బందిని ఆదేశించారు. అన్నా క్యాంటీన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఒక్కొక్కరి నుంచి పూటకు ఐదురూ పాయల చొప్పున నామమాత్రపు ధరను వసూలు చేసి ఆహారప దార్థాలను ఇస్తున్నామని సిబ్బంది కలెక్టరకు వివరించారు.